ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

MONDAY 27TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 206 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 27 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 206 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

**న్యూఢిల్లీ** కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టబోతున్నది. ఈ అంశంపై సోమవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించనున్నది. రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు సన్నాహకంగా ఈ చర్యలు తీసుకున్నట్లు ఈసీ అధికార వర్గాలు తెలిపాయి. ప్రెస్‌మీట్‌లో కమిషన్ అధికారులు తొలి దశ ప్రక్రియ, సర్ నిర్వహించబోయే రాష్ట్రాల గురించి వివరాలను ప్రకటించనున్నారు.




## పత్తి రైతులకు శుభవార్త

**హైదరాబాద్** అక్టోబరు 26 (అక్షరం న్యూస్)

వ్యవసాయ శాఖ నుంచి తాజా సమాచారం వెలువడింది. ఇటీవల రాష్ట్రంలో కురిసిన అత్యధిక వర్షాలు పత్తి రైతులను తీవ్ర ఇబ్బందిలో పడేశాయి. తెలంగాణ పత్తి రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ఆదేశాలు జారీ చేశారు. శనివారం సచివాలయంలో వివిధ పంటల కొనుగోళ్లపై ఉన్నతాధికారులు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. పత్తి కొనుగోళ్లపై కీలక నిర్ణయాలు తీసుకున్న మంత్రి.. సాధారణంగా పత్తిలో తేమ శాతం 8-12 శాతం

➤ మిగతా 2వ పేజిలో..



## తెలంగాణాకు భారీ వర్షాలు

**హైదరాబాద్** అక్టోబరు 26 (అక్షరం న్యూస్)

తెలంగాణకి భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేసింది. 'మొంథా' తుపాను ఆంధ్రా తీరం వైపు వేగంగా దూసుకొస్తోందని.. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం శనివారం ఉదయం వాయుగుండంగా మారిందని చెప్పారు.వాతావరణశాఖ అంచనాల

➤ మిగతా 2వ పేజిలో..

## దేశ రక్షణతో పాటు రైతు రక్షణ అవశ్యం

- రైతు సంక్షేమానికి ప్రాధాన్యమివ్వాలి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- రైతునేస్తం వార్షికోత్సవం సందర్భంగా
- ఐవీ సుబ్బారావు స్మారక అవార్డుల ప్రదానం



హైదరాబాద్ అక్టోబరు 26 (అక్షరం న్యూస్)

దేశ రక్షణతోపాటు రైతు రక్షణ అత్యంత అవశ్యమని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. పట్టణాలు, పరిశ్రమలకు ఇస్తున్నంత ప్రాధాన్యం గ్రామాలు, రైతులకు ఇవ్వడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్లెల అభివృద్ధి, రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. అన్నదాతలు సేంద్రీయ సాగు దిశగా పయనిస్తూ ఆరోగ్య భారతావని నిర్మాణంలో భాగమవ్వాలని పిలుపునిచ్చారు. రైతునేస్తం 21వ వార్షికోత్సవం

➤ మిగతా 2వ పేజిలో..



## కేసీఆర్, బీఆర్ఎస్‌ను అంశాల వారీగానే విమర్శిస్తా

- వారు కాదనుకున్నాకే రాజీనామా చేశా
- మోసపూరిత వ్యక్తులదే పైచేయి అయ్యింది
- 'జూబ్లీహిల్స్'పై నిర్ణయం తీసుకోలేదు
- బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు అదే వస్తుంది: ఎమ్మెల్సీ కవిత

నిజామాబాద్, అక్టోబరు 26 (అక్షరం న్యూస్)

కొంతమంది కారణంగానే కేసీఆర్‌కు చెడ్డ పేరు వస్తోందని.. బీఆర్ఎసను, కేసీఆర్‌ను అంశాల వారీగా మాత్రమే విమర్శిస్తానని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు ఎందుకు బయటకు వచ్చారో తనకు తెలియదని.. ఆ సమయంలో తాను జైల్లో ఉన్నానన్నారు. తాను బీఆర్ఎసలో ఉన్నప్పుడు ఎవరైనా ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉంటే వారితో మాట్లాడేదాన్నని.. వారిని పార్టీలోనే ఉంచే ప్రయత్నం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తన విషయంలో పార్టీ ఏకపక్ష నిర్ణయం తీసుకుందని.. అసలు తాను బయటకు రావాలని అనుకోలేదన్నారు. నిజామాబాద్‌లో

➤ మిగతా 2వ పేజిలో..

# ఎమ్మెల్యేలకూ డీసీసీ పదవులు!

- అవసరమనుకున్న చోట ఇస్తాం
- ఒకే కుటుంబంలో ఇద్దరికి పదవులూ తప్పు కాదు
- సమన్వయ లోపంతోనే మంత్రుల మధ్య వివాదాలు
- కొండా సురేఖ కుమార్తె మాట్లాడిన విధానం ఆక్షేపణీయం
- కవిత యాత్రను స్వాగతిస్తున్నాం
- పదేళ్ల పాపపు పాలనలో ఆమె భాగస్వామ్యాన్ని ప్రశ్నిస్తున్నాం
- జూబ్లీహిల్స్‌లో గెలిచేది కాంగ్రెస్సే
- ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్



న్యూఢిల్లీ, అక్టోబరు 26 (అక్షరం న్యూస్)

జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష (డీసీసీ) పదవులకు ఎమ్మెల్యేలకు కూడా పోటీ పడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. అయితే స్థానిక పరిస్థితులను బట్టి వారికి ఆ పదవులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఇతర పదవుల్లో ఉన్నవారికి డీసీసీ అధ్యక్ష పదవులు ఇవ్వబోమని చెప్పిన విషయం వాస్తవమేనని, కానీ.. ఆ పరిధిలోకి ఎమ్మెల్యేలు రారని అన్నారు. అన్ని అర్హతలు ఉన్నవారికే అవకాశం వస్తుందని స్పష్టం చేశారు. ఆదివారం ఢిల్లీలో తెలంగాణ భవన్‌లో మీడియాతో మహేశ్‌గౌడ్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

"డీసీసీ అధ్యక్ష పదవి కోసం ఐదుగురు ఎమ్మెల్యేలు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ బలోపేతం కోసం అవసరమనుకున్న చోట ఎమ్మెల్యేలకు అవకాశం కల్పిస్తాం. వేరే పదవుల్లో ఉన్నవారైతే.. రాజీనామా చేయించి డీసీసీ అధ్యక్షుడిగా నియమిస్తాం. ఎమ్మెల్యేలకు డీసీసీ పదవులను డబుల్ పోస్టులుగా చూడటం లేదు. అలాగే, ఒకే కుటుంబంలో రెండు పదవులు తీసుకోవడంలో తప్పేమీ లేదు. ఏళ్ల తరబడి కాంగ్రెస్ కోసమే కష్టపడేవాళ్లు ఒకే కుటుంబంలో ఉండొచ్చు. అలాంటప్పుడు వాళ్లకు పదవులు వద్దని ఎలా అంటాం? కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి వంటి వాళ్ల ఇళ్లల్లో రెండు పదవులు వాళ్ల పనికి గుర్తింపుగా వచ్చినవే. ఉత్తమ్ పద్మావతి కూడా డీసీసీ పదవి కోసం దరఖాస్తు చేసినట్టు తెలిసింది. ఈసారి భారీ ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. కొన్ని జిల్లాల్లో ఏఐసీసీ పరిశీలకులు ఇచ్చిన పేర్లే కాకుండా.. సీఎం రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్కతోపాటు నేను ఇచ్చిన పేర్లు వేరుగా ఉన్నాయి. అన్నింటినీ అధిష్ఠానం పరిశీలిస్తోంది. అవసరమనుకుంటే మళ్లీ నన్ను ఢిల్లీకి పిలవొచ్చు. లేదంటే.. వారం, పదిరోజుల్లో డీసీసీ అధ్యక్షుల పేర్లను అధిష్ఠానమే ప్రకటిస్తుంది" అని మహేశ్ గౌడ్ తెలిపారు.

### సమన్వయ లోపంతోనే వివాదాలు..

మంత్రుల మధ్య సమన్వయ లోపంతోనే వివాదాలు వస్తున్నాయని మహేశ్‌గౌడ్ అభిప్రాయ పడ్డారు. "మంత్రి కొండా సురేఖ దగ్గర పనిచేసిన సుమంత్ ఒక ఇంట్లోకి వెళ్లాడు. ఆయనను వెంబడిస్తూ పోలీసులు వెళ్లారు. అది మంత్రి అధికారిక నివాసం కాదు. ఇంతలోనే

➤ మిగతా 2వ పేజిలో..

## రాష్ట్రంలో రౌడీషీటర్ల పాలన నడుస్తోంది!

### రాష్ట్రాన్ని దోచుకుంటున్న రేవంత్‌రెడ్డి కుటుంబం, మంత్రులు: కేటీఆర్



హైదరాబాద్, అక్టోబరు 26 రాష్ట్రంలో రౌడీషీటర్ల పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబం, మంత్రులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో హోటల్స్ యూనియన్ కార్మిక నాయకులు పలువురు బీఆర్ఎసలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బ్రతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చిన కార్మికులను బీఆర్ఎస్ ఎటువంటి ఇబ్బంది కలిగించలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి ఓఎస్డీ తుపాకీతో బెదిరించారని మంత్రి ఇంటికి పోలీసులు వెళ్లారని.. ఆ సమయంలో మంత్రి కూతురు బయటకు వచ్చి తుపాకీ ఇచ్చిందే రేవంత్‌రెడ్డి అని చెప్పారని అన్నారు. మంత్రి భర్తే తుపాకీ ఇచ్చారని పోలీసులు అంటున్నారని చెప్పారు. అలీబాబా దొంగల ముఠా లాగా.. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన తయారయిందని కేటీఆర్ విమర్శించారు. లిక్కర్ బాటిళ్ల స్టిక్కర్ కాంట్రాక్టు కోసం సీఎం అల్లుడు, మంత్రి కొడుకు పోటీపడ్డారని.. ఈ వ్యవహారంలో ఎవరికీ చెప్పలేక ఓ ఐఏఎస్ అధికారి రాజీనామా చేశారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో

➤ మిగతా 2వ పేజిలో..

## నిర్లక్ష్యంగా ఉంటే ఇంటికే!



- మొన్న రామగుండం, నిన్న ఎంజీఎం సూపరింటెండెంట్లపై చర్యలు
- అలసత్వం ప్రదర్శిస్తున్న వారిపై వేటు
- ఇటీవలి కాలంలో ఏడుగురు సూపరింటెండెంట్లపై చర్యలు
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమంటూ సంకేతాలు
- వణుకుతున్న సూపరింటెండెంట్లు
- ఏళ్లుగా పాతుకుపోయిన ఉద్యోగులపైనా వైద్యశాఖ దృష్టి

హైదరాబాద్, అక్టోబరు 26 (అక్షరం న్యూస్)

ప్రజలకు వైద్య సేవలందించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ఆస్పత్రుల సూపరింటెండెంట్లపై సర్కారు సీరియస్‌గా ఉంది. ఇలాంటి వారిపై చర్యలకు ఉపక్రమిస్తోంది. ఇటీవలి

➤ మిగతా 2వ పేజిలో..

# ఎమ్మెల్యేలకూ డీసీసీ పదవులు!

➢ మొదటి పేజి తరువాయి

సురేఖ కుమార్తె కిందికి వచ్చి పానిక్ అయి అలా మాట్లాడారు. ఎవరు, ఎవరినైనా కులం పేరుతో విమర్శిస్తే ఊరుకోం. ఆమెను మందలించాం. అసలు.. ఆమె కాంగ్రెస్ పార్టీ సభ్యురాలు కాదు. పొన్నం ప్రభాకర్ విషయంలోనూ ఇటువంటిదే జరిగింది. ఇక జీవన్‌రెడ్డి శిష్యుడే అడ్లూరి లక్ష్మణ్. ఇవన్నీ.. సమన్వయలోపంతో వచ్చినవే. అన్నీ సద్దుమణిగాయి. కాంగ్రెస్ పార్టీలో ఓపికగా ఉంటేనే భవిష్యత్తు ఉంటుంది. కాంగ్రెసలో కార్యకర్త నుంచి మంత్రి వరకు ఎవరైనా పార్టీ నియమాలకు లోబడే ఉండాలి. నాతో సహా అందరం హైకమాండ్ రాడార్‌లో ఉన్నాం" అని పీసీసీ చీఫ్ అన్నారు. మంత్రుల మధ్య వివాదం హరీశ్‌రావు, కేటీఆర్‌లకు కోతికి కొబ్బరిచిప్ప దొరికినట్టే అయ్యిందన్నారు. ముందుగా వారి కుటుంబంలోని పంచాయితీని సరిదిద్దుకోవాలని హితవు పలికారు. క్యాబినెట్ భేటీలో మంత్రుల పనితీరు, సమన్వయలోపం వంటి అంశాలన్నింటిపైనా సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారని తెలిపారు.

### కవిత పాదయాత్రను స్వాగతిస్తున్నాం

ఎమ్మెల్సీ కవిత పాదయాత్రను స్వాగతిస్తున్నట్లు మహేశ్‌గౌడ్ తెలిపారు. గత పదేళ్ల పాలనలోని అవినీతి గురించి కవిత చెప్పినవన్నీ నిజాలేనన్నారు. అయితే, కవిత సగం మాత్రమే నిజాలు చెప్పారని, మరో సగం చెప్పాల్సి ఉందని అన్నారు. అలాగే, గత పదేళ్ల పాపపు పాలనలో కవితకూ భాగస్వామ్యం ఉన్నందున ఆమెను ప్రశ్నిస్తున్నామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిని కిషన్‌రెడ్డి, బండి సంజయ్ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలన్నారు. "రాముడి పేరుతో రాజకీయం చేయడం తప్పు.. కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ అభివృద్ధికి ఏం చేశారు? జూబ్లీహిల్స్‌లోనూ బీజేపీ మతం పేరుతో రాజకీయం చేయాలని చూస్తోంది. పీజేఆర్ నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయం ఉండగా.. మళ్లీ ఇప్పుడు బండి సంజయ్ పెద్దమ్మ ఆలయం నిర్మిస్తాననడమేంటి? గుళ్లు, గోపురాలను బీజేపీ వాడుకుంటోంది. వేల ఏండ్ల కిందటే శ్రీరాముడు ఏలాడు. కానీ, దేశానికి స్వాతంత్ర్య వచ్చిన 40 ఏండ్లకు బీజేపీ పుట్టింది. అలాంటప్పుడు బీజేపీకి శ్రీరాముడితో ఏం సంబంధం? ఎవరెన్ని కుట్రలు చేసినా జూబ్లీహిల్స్ లో భారీ మెజార్టీతో గెలిచి తీరుతాం. మాగంటి కుటుంబ విషయాలు మీడియాలో చూసిన తర్వాతే మాకు తెలిసింది. అంతే తప్పు.. కేటీఆర్‌లా వేరేవాళ్ల కుటుంబాల్లోకి తొంగిచ్చూస అలవాటు మాకు లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీనే జూబ్లీహిల్స్‌లో ఓటు చోరీ చేసింది. ఓటు చోరీ గురించి తొలిసారి ఫిర్యాదు చేసిందే రేవంత్‌రెడ్డి" అని మహేశ్‌గౌడ్ అన్నారు.

### ఉద్యమ నేతగా కేసీఆర్ అంటే గౌరవమే...

తెలంగాణ ఉద్యమ నేతగా కేసీఆర్ అంటే తనకెప్పుడూ గౌరవమేనని మహేశ్ గౌడ్ తెలిపారు. ఆయనతోపాటు ఉద్యమంలో పాల్గొన్నామని, ప్రత్యేక తెలంగాణ సాధనకు పోరాడామని చెప్పారు. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ పాలనపైనే తమ అభ్యంతరమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలను ఆంధ్రప్రదేశ్ వద్ద తాకట్టు పెట్టారని ఆరోపించారు. కేసీఆర్ ఉదాసీనత వల్లే ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును తెరపైకి తెచ్చిందన్నారు. కాగా, ఢిల్లీ తుగ్లక్ రోడ్డులోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డితో మహేశ్ గౌడ్ భేటీ అయ్యారు. 15 జిల్లాల్లో డీసీసీ అధ్యక్ష పదవులకు తీవ్ర పోటీ ఉన్నందున ఇరువురూ సమాలోచనలు చేసినట్టు సమాచారం.

# కేసీఆర్, బీఆర్ఎస్‌ను అంశాల వారీగానే విమర్శిస్తా

➢ మొదటి పేజి తరువాయి

జనంబాట కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ఆదివారం ఓ హోటల్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. అనివార్య పరిస్థితుల్లోనే పార్టీ బయటకు వచ్చానని.. వారు కాదనుకున్న తర్వాతే రాజీనామా చేశానని తెలిపారు. పార్టీలో ఉండగా మాట్లాడాల్సిన అన్ని చోట్ల మాట్లాడానని.. కానీ పార్టీకి నష్టం చేసే, బాధ్యత మరిచిన మోసపూరిత వ్యక్తులదే పైచేయి అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్ల కారణంగానే బీఆర్ఎస్, కేసీఆర్‌కు నష్టం జరగనుందన్నారు. ఐదేళ్ల క్రితమే ఎవరి పనితీరు ఏంటని తెలుసుకొని ఉంటే మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయేది కాదని చెప్పారు. తాను బీఆర్ఎసలో తిరుగుబాటు చేయలేదని..అంత అవకాశమివ్వకుండానే బయటకు పంపారని చెప్పారు.

### నా బాధ చెబుతా.. వారి బాధ వింటా!

'నా బాధ ప్రజలకు చెబుతా.. వాళ్ల బాధ వింటా.. పరిష్కార మార్గానికి ప్రయత్నం చేస్తా..' అని కవిత అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నిక విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, ఏ పార్టీకి ఓటేయాలన్నది స్థానిక జాగృతి కార్యకర్తలే నిర్ణయం తీసుకుంటారన్నారు. పార్టీ పెట్టుడు పెద్ద పని కాదని, కానీ పార్టీ కన్నా కూడా ప్రజల సమస్యలు తీరడం ముఖ్యమని చెప్పారు. కేసీఆరే తనతో పార్టీ పెట్టిస్తున్నారని వస్తున్న వార్తల్లో నిజం లేదని స్పష్టంచేశారు. కాంగ్రెస్ వాళ్లు తనకు మద్దతు తెలుపుతున్నారన్న దాంట్లో వాస్తవం లేదని.. వాళ్లకే ప్రజల్లో ఏ ఆదరణ లేదని ఎద్దేవా చేశారు. అనుకోకుండా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. దాన్ని కూడా కాపాడుకోలేకపోతోందని విమర్శించారు. స్థానిక ఎన్నికలు వచ్చినప్పుడు ఏం చేయాలన్న దానిపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రానికి చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తుందన్నారు. తాను జనంబాటకు వస్తున్నానని తెలిసి ఓ బీజేపీ ఎంపీ తన గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని.. ఆయన అవినీతిని త్వరలోనే బయటపెడతానన్నారు.

## నిర్లక్ష్యంగా ఉంటే ఇంటికే!

➢ మొదటి పేజి తరువాయి

కాలంలోనే ఏకంగా ఏడుగురు బోధనాస్పత్రుల సూపరింటెండెంట్లకు వైద్య ఆరోగ్యశాఖ షాక్ ఇచ్చింది. విధి నిర్వహణలో అలసత్వం, అవినీతి ఆరోపణలు, రోగుల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఆస్పత్రుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వంటి కారణాలలో వారిపై చర్యలు తీసుకుంది. కొందరిని సస్పెండ్ చేయగా.. మరికొందరికి ఎలాంటి పోస్టింగ్‌లు ఇవ్వకుండా పక్కనపెట్టింది. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమంటూ సర్కారు సంకేతాలిచ్చింది. ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే ఇంటికి పంపుతామన్న గట్టి హెచ్చరిక చేసింది. రోగులు ఇబ్బందిపడే పరిస్థితి తెస్తే ఎంతటి వారి విషయంలోనైనా కఠినంగా ఉంటామని తేల్చి చెప్పింది. ఆస్పత్రుల సూపరింటెండెంట్లపై చాలా సీరియస్‌గా ఉన్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వారి పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. బోధనాస్పత్రుల్లో పాలన వ్యవహారాలపై హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, వైద్యవిద్య సంచాలకుడు డాక్టర్ నరేంద్రకుమార్‌తో వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించినా ఏమాత్రం మారని వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏడుగురు సూపరింటెండెంట్లపై చర్యలు తీసుకోవడం పరిస్థితికి నిదర్శనం. ఈ నెల 25న వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్‌పై సర్కారు వేటు వేసింది. ఆయన్ను ఆ పోస్టు నుంచి తప్పించింది. ఇటీవలికాలంలో ఎంజీఎంలో వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలు, వాటిని పరిష్కరించడంలో సూపరింటెండెంట్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని సర్కారు భావించింది. మంత్రి దామోదర రాజనర్సింహ ఇక నుంచి ప్రతీవారం ఎంజీఎంపై సమీక్ష చేసి తనకు నివేదిక ఇవ్వాలని డీఎంఈను ఆదేశించారు. కొద్ది రోజుల క్రితమే హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారిని ఆ పోస్టు నుంచి మంత్రి తప్పించారు. ఆస్పత్రి పాలనా వ్యవహారాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించడం, రోగులు ఇబ్బందిపడుతున్నా పట్టించుకోకపోవడం, వైద్యులు విధులకు రాకున్నా నిమ్మకు నీరెత్తినట్టుగా ఆమె వ్యవహరించడంతో వేటు వేశారు. ఆమె స్థానంలో ఇంచార్జి డీఎంఈగా పనిచేసిన డాక్టర్ ఎన్.వాణికి బాధ్యతలు అప్పగించారు. రెండు రోజుల క్రితం రామగుండం బోధనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు సింగ్‌నూ విధుల నుంచి ప్రభుత్వం తప్పించింది. రామగుండం వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా ఆమె భర్త ఉన్నారు. వారానికి ఒకటి రెండుసార్లే విధులకు హాజరుకావడం, ఏకకాలంలో ప్రిన్సిపల్, సూపరింటెండెంట్‌గా వ్యవహరిస్తున్నారని ఆమెపై అక్కడి వైద్యులు సర్కారుకు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం ఆమెను విధులను నుంచి తప్పించారు. కొద్ది రోజుల క్రితం నిజామాబాద్ బోధనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్‌ను సర్కారు తప్పించింది.

ఆస్పత్రిలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం, కొవిడ్ సమయంలో రెమ్‌డెసవిర్ ఇంజక్షన్లు అమ్ముకున్నారని, దీర్ఘకాలంగా ఆ ఆస్పత్రి బాధ్యురాలుగా ఉండటంతో ఆస్పత్రిపై గుత్తాధిపత్యం చెలాయించారన్న ఆరోపణలున్నాయి. దాంతో ఆమెను తప్పించారు. హైదరాబాద్‌లోని ప్రముఖ పిల్లల ఆస్పత్రి నీలోఫర్ సూపరింటెండెంట్‌గా ఉన్న డాక్టర్ రవికుమార్ ఒంటెద్దు పోకడలు అవలంబించారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో అవకతవకలు పాల్పడటంతో పాటు ఆస్పత్రి బ్లడ్ బ్యాంకులో రక్తాన్ని బయటకు అమ్ముకున్న ఉద్యోగులకు కొమ్ము కాశారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో ఓ ప్రైవేటు సంస్థ నిర్మిస్తున్న మందుల షాపు భవనం కోసం అక్రమంగా అనుమతులిచ్చారన్న అభియోగాలున్నాయి. దీనిపై పెద్దయెత్తున విమర్శలు రావడంతో సర్కారు ఆయన్ను సస్పెండ్ చేసింది. పేట్ల బురుజు ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా ఉన్న డాక్టర్ రజనీరెడ్డిపై తీవ్ర అవినీతి ఆరోపణలు వచ్చాయి. వైద్య కళాశాల తనిఖీల విషయంలో డబ్బులు తీసుకుని నివేదికలిచ్చారని సీబీఐ నమోదు చేసిన వైద్యుల జాబితాలో ఆమె పేరుంది. దీంతో ఆమెపై వేటు వేశారు. జగిత్యాల బోధనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రభుత్వం ఆయన్ను పక్కనపెట్టింది.

## దేశ రక్షణతో పాటు రైతు రక్షణ అవశ్యం

➢ మొదటి పేజి తరువాయి

సందర్భంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లోని స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఐవీ సుబ్బారావు స్మారక పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకయ్యనాయుడుతోపాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. భూమి హక్కుల కార్యకర్త ఎం.సునీల్ కుమార్‌కు భూమి రత్న, ఐఎఫ్ఎస్ అధికారి జేసీఎస్ రావుకు కృషి రత్న బిరుదులు ప్రదానం చేశారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఆచార్య కొసరాజు చంద్రశేఖర్ రావుకు జీవన సాఫల్య పురస్కారాన్ని అందించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలలో పని చేస్తున్న మరి కొందరిని అవార్డులతో సత్కరించారు. అనంతరం వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. రైతుల జీవన ప్రమాణాలు పెంపొందించడానికి పార్టీలకతీతంగా ప్రభుత్వాలు పని చేయాలన్నారు. రాజకీయ జీవితంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేయాలన్న కోరిక నెరవేరకపోయినా గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా సేవలు అందించడంతో ఆ లోటు కొంతమేర తీరిందని చెప్పారు. మోదీ విదేశీ విధానంతో అంతర్జాతీయ యవనికపై భారత్ పరపతి పెరిగింద న్నారు. అన్నదాతలను చైతన్యపరిచే బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలని పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతుల కోసం 20 ఏళ్లుగా మాస పత్రిక నిర్వహించడం అసాధారణ విషయమంటూ రైతు నేస్తం వెంకటేశ్వరరావును అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులను, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో పద్మశ్రీ పురస్కార గ్రహీత రైతునేస్తం వెంకటేశ్వరరావు, ముప్పవరపు ఫౌండేషన్ ట్రస్టీ ముప్పవరపు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా నిందితులపై జిల్లా పోలీసుల ఉక్కుపాదం

**ప్రభుత్వ నిషేదిత గంజాయి కేసుల్లోని నిందితుడు సపావత్ వెంకన్నపై పీడియాక్ట్ నమోదు చేసిన ఇల్లందు పోలీసులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ఇల్లందు/అక్టోబర్ 26/అక్షరం న్యూస్ నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడి జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులలో నిందితుడిగా ఉన్న సపావత్ వెంకన్న అనే వ్యక్తిపై ఇల్లందు పోలీసులు పీడియాక్టును నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనల మేరకు ఇల్లందు డిఎస్పీ చంద్రభాను సలహామేరకు ఇల్లందు సీఐ సురేష్ కాశీరామ్ తండా, కేసముద్రం మండలం, మహబూబబాద్ జిల్లాకు చెందిన నిందితుడు వెంకన్నపై పీడియాక్ట్ నమోదుకై ఉన్నతాధికారులకు తగిన పత్రాలను సమర్పించారు. అక్రమార్జనే ధ్యేయంగా అలవాటుగా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నిందితుడు వెంకన్నపై ఇల్లందు, భద్రాచలం మరియు హైదరాబాద్ రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్ల నందు కేసులు నమోదు చేయడం జరిగింది. తనపై ఉన్న కేసులలో ఖమ్మం సబ్ జైలులో ఉన్న నిందితుడిపై పీడియాక్టును అమలు చేస్తూ పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఉన్నతాధికారుల నుండి పీడియాక్ట్ ఉత్తర్వుల కాపీనీ అందుకున్న ఇల్లందు సీఐ సురేష్ నిందితుడిని చర్లపల్లి జైలుకి తరలించి అక్కడి అధికారుల సమక్షంలో నిందితుడికి అందజేశారు. ఇలాంటి నేరస్తుల వలన ఎంతో మంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అందుకే వీరిపై పీడియాక్ట్ లను




నమోదు చడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. గంజాయి సమూల నిర్మూలన కొరకు జిల్లా పోలీస్ శాఖ తరపున లిచైతన్యం – డ్రగ్స్ పై యుద్ధంలి అనే కార్యక్రమాన్ని చేపట్టి అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు, జిల్లా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలవాటుగా ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి, వారిపై కూడా పీడియాక్టులను నమోదు చేయనున్నామని తెలియజేసారు. నిందితుడు సపావత్ వెంకన్నపై పీడి యాక్ట్ నమోదయ్యేలా కృషి చేసిన ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, ఇల్లందు సీఐ సురేష్ మరియు సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## రాష్ట్రంలో రౌడీషీటర్ల పాలన నడుస్తోంది!

➢ మొదటి పేజి తరువాయి

నేరచరిత్ర ఉన్న వాళ్లను, బెదిరింపులకు పాల్పడే వాళ్ళను గెలిపిస్తారా...? అని ప్రశ్నించారు. కాగా, జహీరాబాద్ మైనార్టీ గురుకులంలో చదివి వైద్య కళాశాలల్లో సీట్లు సాధించిన ఎంబీబీఎస్ విద్యార్థులను కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావు సత్కరించారు. జహీరాబాద్ గురుకులం నుంచి మాత్రమే 16 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. కాగా, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న అన్ని జిల్లాల కలెక్టరేట్లను ముట్టడించనున్నట్లు బీఆర్ఎసవిద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## పత్తి రైతులకు శుభవార్త

➢ మొదటి పేజి తరువాయి

వరకు ఉండాలనే నిబంధనను సడలించాలని సీసీఐ అధికారులకు సూచించారు. వర్షాల నేపథ్యంలో తడిసిన పత్తిని రైతులు ఆరబెడుతున్నా తేమ శాతం తగ్గడం లేదని.. 12 శాతం కంటే ఎక్కువ తేమ ఉన్నా కూడా మద్దతు ధరలతో కొనుగోలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. రైతులు దళారుల వద్దకు వెళ్లి మోసపోకుండా, కేవలం సీసీఐ కొనుగోలు కేంద్రాలలోనే పత్తి అమ్మకాలు జరిగేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు.పత్తిలో తేమ శాతంపై, అలాగే కొనుగోలు ప్రక్రియలో ఉన్న 'ఎల్1, ఎల్2 మ్యాపింగ్' విధానంపైనా రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలి. ఈ-నామ్ సర్వర్‌లో ఏర్పడుతున్న సమస్యతో కొన్ని జిల్లాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. కొనుగోళ్లు పారదర్శకంగా, వేగంగా జరిగేందుకు వీలుగా ఉమ్మడి జిల్లాలకు నియమించిన నోడల్ అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలని మంత్రి నిర్దేశించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ రవాణా అవుతున్న మొక్కజొన్నను నిరోధించాలని మార్కెటింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు. స్థానిక రైతులు నష్టపోకుండా అక్రమ రవాణాను కట్టడి చేయాలని స్పష్టం చేశారు. మొత్తంగా, రైతులు నష్టపోకుండా ప్రతి గింజకూ మద్దతు ధర దక్కేలా, కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇక పత్తి కొనుగోళ్ల తర్వాత మూడ్రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణాకు భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి.. ప్రకారం.. ఈ వాయుగుండం ఆదివారం నాటికి తీవ్ర వాయుగుండంగా, సోమవారం ఉదయానికి పూర్తిస్థాయి తుపానుగా మారే అవకాశం ఉందన్నారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత లేదా మంగళవారం తెల్లవారుజామున ఇది తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని ఐఎండీ అంచనా వేసింది.భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ముఖ్యంగా అక్టోబర్ 28న సాయంత్రం వేళ కాకినాడ సమీపంలో ఈ 'మొంథా' తుపాను తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది.దీని ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ముఖ్యంగా అక్టోబర్ 28, 29 తేదీల్లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నేటి నుంచి ఐదు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందన్నారు.జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచన ఉందన్నారు. ఈ జిల్లాలతో పాటు మిగిలిన ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30- 40 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని సూచించారు. రాజధాని హైదరాబాద్ నగరంలో కూడా వర్షాలకు అవకాశం ఉందని చెప్పారు.నేడు ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, కొమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్ సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయని చెప్పారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాత భవనాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం, విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అక్టోబర్ 30 తర్వాత వర్షాల తీవ్రత క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అప్పటి వరకు జాగ్రత్తగా ఉండాలన్నారు.

## ప్రజల సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణ

**భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి జిల్లా కలెక్టర్ : జితేష్ వి.పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 26/ అక్షరం న్యూస్‌బీ ప్రజలకు సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పేర్కొన్నారు.
జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ నందు తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# అన్నిరంగాల్లో పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాలి

-పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ..




**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 26 అక్షరం న్యూస్**

ఒకప్రాంతం అభివృద్ధి చెందాలంటే రోడ్లు, రైల్వే, విమాన సర్వీసు సేవలు విస్తృతంగా ఉన్నప్పుడే సాధ్యపడుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీక్రిష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం పెద్దపల్లి నూతన ప్రెస్ క్లబ్బును సందర్శించిన ఆయన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నికల నాటినుంచి నేటివరకు ప్రభుత్వ పనితీరుని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో టూరిజాన్ని అభివృద్ధి చేసినట్లయితే సందర్శకుల తాకిడి పెరుగుతుందని దీనివల్ల ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. పాలకుతి మండలం కన్నాల వద్ద చాలాకాలంగా పెండింగులో ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జీ నిర్మాణం జరిగితే వాహనదారులకు ఉపయోగపడుతుందని ఎంపి తెలిపారు. లిఎంపికి జర్నలిస్టుల సన్మానం..లినూతన ప్రెస్ క్లబ్ ఏర్పడ్డ తర్వాత మొదటిసారి వచ్చిన ఎంపి గడ్డం వంశీకి జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. ప్రెస్ మీట్ అనంతరం ఆయనను సన్మానించారు. జర్నలిస్టులకు అందవలసిన సదుపాయాల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్ళరు.

# ఆర్యవైశ్యులు అన్ని రంగాలలోఏకతాటిపై నిలవాలి

– జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) అక్టోబర్ 26:** సమస్యల పరిష్కారంలో ఆర్యవైశ్యులు ఏకతాటిపై నిలచి..అన్ని రంగాల్లో ఎదగాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభఅధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద కుమార్ పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి సోమేశ్వర్ అధ్యక్షతన జరిగిన జిల్లా ద్వితీయ ఆర్యవైశ్య మహసభ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమిష్టిగా ఉంటే ఏదైనా సాదించవచ్చని.. కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు అవకాశం వస్తే తప్పకుండా పోటీ చేయాలని ఆయన కోరారు, సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు, రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్,ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు, రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్, జోన్ చైర్మన్ కూరెళ్ల వేదకుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాదంశెట్టి వరూధిని, ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి అనుజ, కోశాధికారి తమ్మి స్రవంతి, సేవాదళ్ అధ్యక్షుడు మణికంఠ సోమన్న, గజ్జి సంతోష్, గండె లిరిల్, కూరెళ్ల ఉపేందర్, పోకల శివకుమార్, అయిత జయరాములు, దుద్దెల్ల రాజేందర్, గజ్జి వీరవజ్రయ్య, ఉపేందర్, శంకర్ంగం, చిరంజీవి. బచ్చు శ్రీనివాస్, హరిప్రసాద్, శంకరయ్య, వెంకటరమణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశికి కుందనపల్లి ఐఓసీ దగ్గర ఘన స్వాగతం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఐక్యరాజ్య సమితిలో సమావేశాలు ముగించుకొని ఆదివారం హైదరాబాదు నుండి మంచిర్యాల్ కు వెళ్తున్న పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ ని రామగుండం కుందనపెల్లి ఐఓసీ దగ్గర అనుమాస శ్రీనివాస్ జీన్స్ డివిజనల్ రైల్వే మెంబర్ గారి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. .ఐఓసీ రాజపురం కి చెందిన దువాసి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు అంతేకాకుండా ఐఓసీ కుందనపెల్లి ఏరియా 4 చౌరస్తాల రాజీవ్ రహదారిరోడ్డుపైన దాదాపు రోడ్డు దాటేటప్పుడు ఎన్నో యాక్సిడెంట్లు జరిగాయని అని ఎంపీ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగినది పెద్దపల్లి ఎంపీ గారు స్పందించి ఈ యొక్క రాజీవ్ రహదారి పైన సిగ్నల్ పాయింట్స్ పెట్టిస్తానని పెద్దపెల్లి ఎంపీ వంశీ కృష్ణ చెప్పారు ఈ యొక్క కార్యక్రమంలో దండగుల రమేష్ గొల్లపల్లి వెంకటేష్ రాచకట్ల శ్రావణ్ బొడ్డు సాయి నామల అరవింద్ మోర సాయి ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు

# నాందేడ్ నుండి తిరుపతికి వెళ్లే స్పెషల్ ట్రైన్ ఆపాలని రైల్వే అధికారులకు వినతిపత్రం




**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 26(అక్షరం న్యూస్)**

ఓదెల రైల్వే స్టేషన్లో నాందేడు నుండి తిరుపతికి వెళ్లే స్పెషల్ ఎక్స్ప్రెస్ ఆపాలని రైల్వే నార్త్ తెలంగాణ ఫోరం ప్రధాన కార్యదర్శి కలవేనీ శ్రీనివాస్ రైల్వే జీఎం డిఆర్ఎం సిపిటిఎమ్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా కలవేనీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఓదెల రైల్వే స్టేషన్ ప్రయాణికుల సౌకర్యం కోసం నాందేడ్ నుండి తిరుపతికి వెళ్లే స్పెషల్ ట్రైన్ ఎక్స్ప్రెస్ ఓదెల రైల్వే స్టేషన్ ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని అదేవిధంగా జిల్లాలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల మల్లికార్జున స్వామి ఆలయం ఉన్నందున భక్తులు మహారాష్ట్ర నుండి ఇటు హైదరాబాదు నుండి వచ్చి మొక్కులు చెల్లించు కుంటున్నారని ఈ ట్రైన్ ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని దానికి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా నాందేడు నుండి తిరుపతి వెళ్లే ట్రైన్ ఆపేందుకు కృషి చేస్తానని తెలపడం జరిగిందని కలవేణి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణా రావు



**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 26 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలోని శ్రీరామ జిన్నింగ్ ఇండస్ట్రీస్ %జజ×% ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలసి పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణా రావు గారు మాట్లాడుతూ...రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు. 08 శాతం తేమతో ? 8110/- రూపాయలు పత్తి పంటకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు. పత్తి,వరి, మిర్చి,మొక్కజొన్నలు, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు, సన్న వడ్లకు బోనస్ ఎన్నో పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. గత వేసంగి, ప్రస్తుత వర్షాకాలం పంటలకు ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇవ్వబోతుంది అన్నారు. వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు అన్నారు. ఈ భూమిలో ఏ పంట పెడితే పండుతుందో రైతు ఆ మట్టిని బట్టి చెప్పుతాడు అన్నాడు. త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనడం జరుగుతుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతినిత్యం రైతుల కోసమే ఆలోచన చేస్తూ వారి సంక్షేమం కోసం ఎన్నో గొప్ప గొప్ప మార్పులు తీసుకొస్తున్నారు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో గత పాలకులు రైతుల దగ్గర క్వింటాలు వడ్లకు 10 కిలోల పైన తరుగు పెట్టీ వారి నడ్డివిరిచారని అన్నారు. మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాను శాసనసభ్యుడుగా ఎన్నికైన తర్వాత పెద్దపల్లి నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా చేసి రైతన్నలకు మేలు చేశామని ప్రజలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు స్వరూప, ప్రకాష్ రావు మరియు శ్రీరామ జిన్నింగ్ ఇండస్ట్రీస్ యాజమాన్యం మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు...

# కొల్లి ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంకు రైటింగ్ ప్యాడ్స్ అందజేత

## అన్ని దానాల్లో కెల్లా విద్యా దానం గొప్పది కొల్లి ఫౌండేషన్స్ అధ్యక్షులు : కల్పనా చౌదరి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 26 /అక్షరం న్యూస్**

అన్ని దానాల్లో కెల్లా విద్యా దానం గొప్పది కొల్లి ఫౌండేషన్స్ అధ్యక్షులు కల్పనా చౌదరి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో కొల్లి ఫౌండేషన్స్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరి ఆధ్వర్యంలో గ్రంథాలయంకు రైటింగ్ ప్యాడ్స్ అందజేశారు. ఈసందర్భంగా విద్యార్థుల్ని ఉద్దేశించే మాట్లాడుతూ కష్టపడి చదువుతున్న నిరుపేద కుటుంబాల నుంచి వచ్చి గ్రంథాలయాలను ఉపయోగించుకోవడం చాలా సంతోషకరమని, ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సహాయాన్ని అందించడం మనసుకు తృప్తిగా ఉందని, ఫౌండేషన్ ద్వారా ఇంకా ఎన్నో సేవలు అందించి గ్రంథాలయాల అభివృద్ధికి మా కొల్లి ఫౌండేషన్ ద్వారా అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి మణి మృదుల ,యూత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీదేవి పల్లి ఈశ్వర్ మరియు పాఠకులు పాల్గొన్నారు.

# వాడవాడలా సీపీఐ వందేళ్ల వేడుకలకు ఇంటింటి ప్రచారం

## జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య అధ్వర్యంలో రామవరం లో సిపిఐ ఇంటింటి ప్రచారం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 26/అక్షరం న్యూస్:**

సిపిఐ శతవసంతాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా వాడవాడలా వందేళ్ల వేడుకలు జరుపుకోవాలని, వేడుకల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు. సిపిఐ శతవసంతాలు పురస్కరించుకొని పట్టణంలోని రామవరం, బూడిదగడ్డ ఏరియాల్లో ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సిపిఐ వందేళ్ల చరిత్రను ముద్రించిన కరపత్రాలు అందించి ఉత్సావాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ డిసెంబర్ 25వరకు పట్టణంలోని అన్ని పార్టీ శాఖల్లో జెండా పండుగలు జరుపుతున్నామని, పట్టణంలో జరిగే రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ప్రచార జాతాల సందర్భంగా బహిరంగ సభలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరిగే జాతీయ స్థాయి ముగింపు ఉత్సావాల బహిరంగ సభకు పట్టణం నుంచి పదివేల మందిని తరలించేందుకు కార్యాచరణ రూపొందించి ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సావాలని ప్రజలు సహకరించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు గెడ్డాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, పద్మ, నేరెళ్ల రమేష్, నాయకులు గోపికృష్ణ, గుత్తుల శ్రీనివాస్, సందెబోయిన శ్రీనివాస్, డి గురుమూర్తి, తూముల శ్రీనివాస్, ఖయూమ్, జలీల్, పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలి

### –ఐద్వ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల.

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 26/అక్షరం న్యూస్ :**



–కేసముద్రం మండల కేంద్రంలో కేసముద్రం మండల ఐద్వా,కార్యదర్శి అల్పుగొండ సావిత్ర ఆధ్వర్యంలో, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఐద్వా, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి పెల్లి ప్రమీల పాల్గొని మాట్లాడుతూ దేశంలో రోజురోజుకి మహిళలపై, పిల్లలపై అత్యాచారాలు మానభంగాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బయటికి వెళ్లిన స్త్రీలు ,పిల్లలు ,వృద్ధులు ఇంటికి వచ్చే అంతవరకు గ్యారెంటీ లేదని వాపోయారు. దేశంలో గోమాతకు ఉన్న గౌరవం భద్రత భారత దేశంలోని మాతలకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ లలో కాలేజీలో ,హాస్టల్లో ,రోడ్లపై, బస్సులలో ,ఇతర వాహనాల్లో వెళుతున్న మహిళలపై మృగంలా అత్యాచారాలకు పాల్పడుతున్న దుండగులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని మహిళపై దాడులను అరికట్టాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ఉల్లి విమల కవిత తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ నగర్ నుండి ఉల్లిగడ్డల బజార్ వరకు విద్యుద్దీపాల ప్రాజెక్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని కళ్యాణ్ నగర్ నుండి ఉల్లిగడ్డల బజార్ వరకు విద్యుద్దీపాల ఏర్పాటు పనులను ఆదివారం రాత్రి రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ ప్రారంభించారు.
ఈ పనులు రూ.22 లక్షల నిధులతో తెలంగాణ పట్టణాభివృద్ధి ఆర్థిక సంస్థ నిధుల ద్వారా చేపట్టబడ్డాయి. ఈ సౌకర్యం ద్వారా రాత్రి వేళల్లో ప్రజలకు సురక్షిత రాకపోకలు సులభతరం అవుతాయి. అదేవిధంగా వీధులు వెలుగులతో మెరవడం వల్ల పట్టణానికి కొత్త అందం చేకూరనుంది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ "ప్రజల సౌకర్యం మా ప్రథమ కర్తవ్యం. ప్రతి వీధి వెలుగులతో మెరవాలని, ప్రతి వాడ అభివృద్ధి బాటలో నడవాలని మా సంకల్పం. రామగుండం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోంది," అన్నారు.అతను రామగుండం పట్టణాన్ని ఆధునిక మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ గట్ల రమేష్ రాజిరెడ్డి బాలాంకు స్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉల్లిగడ్డల వ్యాపారులు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ను సత్కరించారు.

## రాష్ట్ర ప్రభుత్వం భూములకు పట్టాలు ఇవ్వాలి

### – ఎంసిపిఐయు యు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 26/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో భూమి సాగులో ఉన్న పట్టాలు లేని రైతుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ రైతులు సంవత్సరాల తరబడి లావాని పట్టా అదేవిధంగా నవాబ్ జంగ్ పేర్లతో భూములు ఉండడం మూలంగా వీరికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము పట్టాలు చేయకుండా ఉండడం మూలంగా ప్రభుత్వ పథకాలు రావడంలేదని అదేవిధంగా రైతు భరోసా తదితర ప్రభుత్వం ద్వారా వచ్చేటువంటివి వర్తించడం లేదని పట్టా ఉంటేనే రైతు కుటుంబాలకు రక్షణ ఉంటుందని భూములకు పట్టాలు రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చేంతవరకు ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ యొక్క పోరాటానికి గ్రామ రైతుల కమిటీ కన్వీనర్ గా ఎండి షబ్బీర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈనాటి ఈ సమావేశంలో పాల్గొన్నవారు: గుండా దుర్గేష్, అంకిరెడ్డి వీరన్న, కాకి సంతోష్, అంకిరెడ్డి రాంబాబు, నూకల వినోద, అంకిరెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.

## మినిమం వేజ్ బోర్డు చైర్మన్ కుమారుడి పెళ్లి వేడుకలు ఎమ్మెల్యే మక్కాన్సింగ్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస**

ఎన్టిపిసి కాశిపల్లి సమీపంలోని ఆర్ఆర్ గార్డెన్స్ లో ఆదివారంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మినిమమ్ వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కుమారుడు అనుదీప్, ప్రియాంకల వివాహ వేడుకకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందం, ఐశ్వర్యం, సంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అసిఫ్ పాషా మహంకాళి స్వామి ఎం నరసింహారెడ్డి ధర్మపురి పూసాలతిరుపతి , ప్రజా ప్రతినిధులు, సన్నిహితులు, బంధువులు మరియు స్నేహితులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు పై వ్యక్తిగత ఆరోపణలు చేస్తే సహించము.. ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్

### సెక్రటేరియట్లో సెటిల్మెంట్ల బ్యాచ్ మీది

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



. రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు పై బి ఆర్ ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ హెచ్చరించారు. ఆదివారంఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు శ్రీధర్ బాబు వ్యక్తిగత విషయాలపై ఆరోపిస్తున్నారని అన్నారు. శ్రీధర్ బాబు లెటర్ ప్యాడ్ విషయంలో ఆయన ఓ ఎస్ డి మూడు నెలల క్రితమే పోలీసులకు ఫిర్యాదు చేశాడని గుర్తు చేశారు. శ్రీధర్ బాబుకు రాష్ట్రమంతా పరిచయాలు ఉన్నాయని ఇన్చార్జిగా ఆయన పని చేశారని తెలిపారు. బీసీల కోసం ముఖ్యమంత్రి శ్రీధర్ బాబు ఉత్తంకుమార్ రెడ్డి తదితరులు కమిటీ వేసి బీసీ రిజర్వేషన్ సాధిస్తే సహించలేని టిఆర్ఎస్ నాయకులు ఈర్షతో విమర్శిస్తున్నారని అన్నారు. సెక్రటేరియట్లో రాత్రి 9 గంటల వరకు పనిచేస్తే అది ప్రజల కోసమే అని గుర్తు చేసుకోవాలన్నారు రాత్రిపూట సెటిల్మెంట్లు జరిగే వ్యవహార తీరు టిఆర్ఎస్ ది , అవి గుర్తుకొచ్చి ఇతరుల పై ఆరోపణ చేయడం. హాస్యాస్పదంగా ఉందన్నారు. అవసరమైతే రాత్రి రెండు గంటల వరకు కూడా ప్రజల కోసం పనిచేస్తామని అన్నారు. ఇప్పుడు ప్రజాపాలన కొనసాగుతున్నదని ఎమ్మెల్యేలు మంత్రులు ఎప్పుడంటే అప్పుడు ముఖ్యమంత్రి కలుసుకొని మంత్రులు కలుసుకొని ప్రజల కోసం పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. గతంలో ముఖ్యమంత్రి గేటు కూడా మంత్రులు దాటే వారు కాదని, ఎమ్మెల్యేలకు అపాయింట్ దొరకలేదని ఎన్నోసార్లు రుజువు అయిందన్నారు. గోదావరిఖని మెడికల్ కాలేజీలో ఉద్యోగాలు అమ్ముకున్నట్టు నిరూపించాలని లేదా ముక్కు భూమికి రాయాలని అన్నారు. ఆర్ఎఫ్సిఎల్ లో ఉద్యోగాలు అమ్ముకున్న చరిత్ర ఇంకా మర్చిపోలేదని చెప్పారు. మెడికల్ కాలేజ్ కి వచ్చి ఎంక్వయిరీ చేద్దాం రండి అని ఆయన పిలుపునిచ్చారు.దూషిస్తే కాంగ్రెస్ కార్యకర్తలు సహించరని అన్నారు.

ప్రజా క్షేమం కోసం పాటుపడుతున్న శ్రీధర్ బాబును దూషిస్తే తగిన బుద్ధి చెప్తామని అన్నారు.ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ మాజీ మారెల్లి రాజిరెడ్డి కాల్వ లింగస్వామి కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి

### –ప్రస్తుత రాష్ట్ర కార్యవర్గానికి పదవుల్లో కొనసాగే అర్హతలేదు..
### –తప్పులు సవరించుకోకుంటే సంఘాన్ని స్వాధీనం చేసుకుంటాం..
### –పిఆర్టియు తెలంగాణ స్టేట్ రాష్ట్ర అధ్యక్షులు కంటెస్టెడ్ అభ్యర్థి కర్రు సురేష్..




**పెద్దపల్లి, టౌన్ అక్టోబర్ 26 అక్షరం న్యూస్**

జిల్లా సబ్ రిజిస్ట్రారును మోసం చేసి పిఆర్టియుటీఎస్ హౌసింగ్ బోర్డ్ సొసైటీకి చెందిన ఓపెన్ ప్లాట్లను అక్రమంగా బయట వ్యక్తులకు విక్రయించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అవినీతిపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలని పిఆర్టియు తెలంగాణ ప్రెసిడెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి కర్రు సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2021లో ఉపాధ్యాయ సంఘ సొసైటీ యొక్క ఓపెన్ ప్లాట్ల అమ్మకంలో శ్రీపాల్ రెడ్డి బూటకపు తీర్మానాలు చేసి, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీనివాసులునాయుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జాలి మహేందర్రెడ్డి, మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కమలాకరరావు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్రావు సంతకాలను ఫోర్జరీ చేశారని ఆరోపించారు. బాధ్యతాయుత పదవిలో ఉండి నీచపనులు చేయడం సభ్య సమాజానికి అవమాన కర మన్నారు. ఇలాంటి అవినీతిపరులకు చట్టసభల్లో కొనసాగే అర్హతలేదన్నారు. సంఘ నాయకుల అక్రమాలను ఎండగడుతున్న వారిని క్రమశిక్షణ చర్యల పేరుతో విచ్చలవిడిగా తొలగిస్తూ, అక్రమ నియామ కాలతో సంఘ నియమావళిని తుంగలో తొక్కుతున్నారని దుయ్యబట్టారు. 2019నుండి సంఘ బైలా, నూతన మేనేజిమెంటు కమిటీ అప్రూవల్ కాలేదని కాబట్టి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనధికార వ్యక్తులుగానే పరిగణించబడ తారని స్పష్టం చేశారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల అసమర్థత, అవగాహనలోపం, తీవ్ర నిర్లక్ష్యం వలన సంఘ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వము రద్దయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమాలపై కమిషనర్ అండ్ ఐజి, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకి, జిఏడీకి ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. ఒంటెద్దు పోకడలతో వెళుతూ సంఘానికి నష్టం జరిగేతే, పోరాటాన్ని తీవ్రతరం చేసి త్వరలోనే పిఆర్టియు టీఎస్ రాష్ట్ర సంఘం అన్ని జిల్లా శాఖలకు ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర సంఘాన్ని స్వాధీనం చేసుకుటామని సురేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ రాష్ట్ర నాయకులు బొంతల సతీష్, బాబు, వంతడుపుల రఘు, సత్యనారాయణ, కుంట రామన్న, మోగురం సుధాకర్, శ్రీధర్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమౌళి, రఘుబాబు, శ్రీనివాస్ రెడ్డి, ఆడెపు రవి, నాగరాజు, కిష్టయ్య, మల్లేష్, రామన్న, ఓదెలు, సతీష్ కుమార్, అరుణ్, కేశవ్, కృష్ణ, రవి, కృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డబ్బులున్నవారికే బిసి పదవులు దక్కడం విచారకరం

### –దాసరి ఉషను పదవి నుండి తొలగించాలి..–బిసి సంఘాలకు రాజీనామా చేసిన శ్రీమాన్..




**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 26 అక్షరం న్యూస్**

బిసిల ఆత్మగౌరవాన్ని బిఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టడం తనను తీవ్ర మనస్థాపానికి గురిచేసిందని పేర్కొంటూ జాతీయ బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమాన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీకి చెందిన దాసరి ఉషను పెద్దపల్లి జిల్లా బిసి జేఏసి చైర్మన్ పదవిలో నియమించడం దారుణమన్నారు. డబ్బులతోనే బహుజన ఉద్యమాలు నడుస్తాయనే అభిప్రాయాన్ని శ్రీమాన్ ఖండించారు. 20యేళ్ళుగా బిసి ఉద్యమాల్లో పాల్గొని, బహుజనులను ఐఖ్యం చేసే పనిలో కార్యోన్ముఖుడినై ఉన్న తనను సంప్రదించకుండా చైర్మన్ పదవిని ఇతరులకు కట్టబెట్టడం అన్యాయమన్నారు. దాసరి ఉషను వెంటనే పదవి నుండి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ క్రిష్ణయ్య తీరుకు నిరసనగా అన్ని బిసి పదవుల నుండి తప్పుకుంటున్నట్లు శ్రీమాన్ ప్రకటించారు. త్వరలో భవిశ్యత్ కార్యాచరణ ప్రకటించి, బిసి ఉద్యమాన్ని మరింత బలంగా నిర్మిస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ అజయ్, ముక్కెర్ల రాజేషం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళ ఇంట్లో చోరీ

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 26/అక్షరం న్యూస్ :-**



కేసముద్రం మండలం తాళ్ళపూసపల్లి గ్రామం లో పాతూరి అనసూర్య భర్త వెంకన్న (లేట్ ), 50 సంవత్సరాలు కూలీ పని చేసుకునే ఆమె ఇంట్లో ఈ నెల 25 న రాత్రి సమయంలో అనసూర్య ప్రక్క ఇంటి వద్ద పడుకోగా ఆమె ఇంట్లో లేనిది గమనించి ఎవరో గుర్తు తెలియని దొంగలు ఆమె ఇంట్లో కి ప్రవేశించి 5.6 తులాల బంగారు ఆభరణాలు, 17 తులాల వెండి పట్టీలు దొంగిలించుకుపోయినారు అని అనసూర్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించనైనది. స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

## మేడిపల్లి సెంటర్ శిరిడి సాయి ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎన్టీపీసీ టీటీఎస్ మేడిపల్లి సెంటర్ సమీపంలోని శ్రీ సద్గురు షిర్డీ సాయిబాబా ఆలయంలో ఆదివారం (కార్తీక మాస శుక్ల పంచమి) సందర్భంగా వార్షిక బ్రహ్మోత్సవం ఘనంగా జరిగింది.ఉదయం 7 గంటల 1 నిమిషం నుంచి 8 గంటల వరకు శ్రీ బాబా వారికి పంచామృతాభిషేకం, ఫలాభిషేకం, గంగాజలాభిషేకం, విభూతి అభిషేకం వేద మంత్రోచ్ఛారణల నడుమ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఉదయం 10.30 గంటల నుంచి 11.45 గంటల వరకు హోమ కార్యక్రమం, మధ్యాహ్నం 12.05 గంటలకు మహానైవేద్యం, తీర్థప్రసాదం, అన్నప్రసాద వితరణ నిర్వహించారు.సాయంత్రం 6 గంటలకు బాబా పల్లకి సేవ, హారతీ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయిబాబా ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమాన్ని సాయి సేవ సమితి – ఎన్టీపీసీ టీటీఎస్ మేడిపల్లి సభ్యులు సమర్పణ భావంతో నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సన్నిహిత భక్తులు, సేవా సిబ్బంది కీలకంగా సహకరించారు.

# అద్భుతమైన ప్రయోజనాలను అందించే వేప నూనె..



ఆయుర్వేదంలో వేపకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. వేపాకులు, బెరడు, పువ్వులు, పండ్లు.. ఇలా అన్ని భాగాల్లోనూ ఔషధ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. వాటిని అనేక వ్యాధులను నయం చేసేందుకు భిన్న రకాలుగా ఉపయోగిస్తారు. ఈ క్రమంలోనే వేప నూనె ఆయుర్వేదంలో ఎక్కువగా వినియోగంలో ఉంటుంది. వేప పండ్లపై అధిక పీడనంలో ఒత్తిడి కలిగించడం ద్వారా వేప నూనెను తయారు చేస్తారు. వేప నూనె వల్ల అనేక లాభాలు కలుగుతాయి. వేప నూనెలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. అజాడిరాక్టిన్, నింబిన్, నింబిడిన్, గెడునిన్, నింబొలైడ్ అనే బయో యాక్టివ్ సమ్మేళనాలు వేప నూనెలో ఉంటాయి. ఇవి సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్ కారకాలుగా పనిచేస్తాయి. దీంతో ఇన్ ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. రోగాలు రాకుండా ఉంటాయి.ఫంగస్ పెరగకుండా..వేప నూనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి మొటిమలు, చర్మ ఇన్ ఫెక్షన్లను తగ్గిస్తాయి. చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. వేప నూనెలో యాంటీ ఫంగల్ గుణాలు సైతం ఉంటాయి. ఇవి చర్మం, జుట్టు, గోర్లు, పాదాలు, గజ్జలు వంటి భాగాల్లో వచ్చే ఫంగస్, ఈస్ట్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఆయా భాగాల్లో ఉండే దురద, దద్దుర్లు తగ్గిపోతాయి. బ్యాక్టీరియా, ఫంగస్, ఈస్ట్ పెరగకుండా చేసే గుణం వేప నూనెలో ఉంటుంది. అందువల్ల ఆయా చర్మ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. వేప నూనెలో యాంటీ వైరల్ గుణాలు సైతం అధికంగానే ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ నూనె పలు రకాల వైరస్‌లను సమర్థవంతంగా ఎదుర్కొంటుందని తేలింది. దీని వల్ల జ్వరం వంటి వాటిని తగ్గించుకోవచ్చు.చర్మ సమస్యలకు..వేప నూనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు మొటిమలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. మొటిమలకు కారణం అయ్యే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. మొటిమలు ఉండే ప్రాంతంలో ఎరుపుదనం, దురద, వాపులు తగ్గుతాయి. తామర, గజ్జి, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులకు సైతం వేప నూనె అద్భుతంగా పనిచేస్తుంది. దీన్ని రాయడం వల్ల వాపులు, దురదలు, మంట తగ్గిపోతాయి. వేప నూనె సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. చర్మానికి తేమను అందిస్తుంది.

ఇందులో ఉండే విటమిన్ ఇ చర్మానికి తేమను అందించి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.ఎలాగైనా వాడవచ్చు..వేప నూనెను వాడడం వల్ల ముఖంపై ఉండే ముడతలు, వృద్ధాప్య ఛాయలు తగ్గిపోతాయి. సహజసిద్ధమైన నిగారింపు వచ్చి యవ్వనంగా కనిపిస్తారు. గాయాలు, పుండ్లను మానేలా చేయడంలోనూ వేప నూనె అద్భుతంగా పనిచేస్తుంది. వేప నూనెను అన్ని రకాల చర్మాలు ఉన్నవారు వాడవచ్చు. ముఖ్యంగా ఆయిల్ స్కిన్ ఉన్నవారు జిడ్డుగా అవుతుందని భయ పడాల్సిన పనిలేదు. దీన్ని వాడితే జిడ్డుగా ఉన్న చర్మం సాధారణ స్థితికి వస్తుంది. అధికంగా స్రవించే నూనెల ఉత్పత్తి తగ్గుతుంది. వేప నూనెను వాడితే పొడి చర్మం తేమగా మారి కాంతివంతంగా కనిపిస్తుంది. వేప నూనెను నేరుగా చర్మంపై రాయవచ్చు. లేదా ఏదైనా పదార్థంలో కలిపి కూడా వాడుకోవచ్చు. పెరుగు, పసుపు, తేనె, నిమ్మరసం, చల్లని పాలు, టమాటా గుజ్జు, బొప్పాయి గుజ్జు, కొబ్బరినూనె వంటి వాటిల్లో కలిపి ఆయా సమస్యలకు ఔషధంగా వాడుకోవచ్చు.

## బిజినెస్

# 'సరసమైన ఇళ్ల' నిర్వచనంలో మార్పునకు క్రెడాయ్ విజ్ఞప్తి



దిల్లీ: రెసిడెన్షియల్ ప్రాపర్టీల డిమాండ్‌ను పెంచడానికి గృహ రుణాలపై చెల్లించే వడ్డీతో పాటు అసలు మొత్తంపై పన్ను మినహాయింపు పరిమితిని పెంచాలని 'భారత స్థిరాస్తి సంఘాల సమాఖ్య' ప్రభుత్వాన్ని కోరింది.అలాగే 'సరసమైన ఇళ్ల' నిర్వచనాన్ని సైతం సవరించాలని బడ్జెట్ అంచనాల్లో భాగంగా కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.ప్రస్తుతం సెక్షన్ 80సీ కింద గృహ రుణాల అసలు మొత్తం చెల్లింపులో రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు ఉంది. దీన్ని మరింత విస్తరిస్తూ బడ్జెట్‌లో ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని క్రెడాయ్ కోరింది. లేదా అసలు మొత్తం కింద చేసే చెల్లింపులకు సెక్షన్ 80సీకి వెలుపల ప్రత్యేక మినహాయింపునివ్వాలని విజ్ఞప్తి చేసింది.రూ.45 లక్షలకు పరిమితమైన 'సరసమైన ఇళ్ల' నిర్వచనాన్ని సవరించాలని క్రెడాయ్ డిమాండ్ చేసింది. ఈ పరిమితిని 2017లో నిర్ణయించారని గుర్తుచేసింది. అప్పటితో పోలిస్తే ద్రవ్యోల్బణం, స్థిరాస్తి ధరలు గణనీయంగా పెరిగాయని తెలిపింది. 'నేషనల్ హౌసింగ్ బ్యాంక్' గణాంకాల ప్రకారం.. 2018 నుంచి స్థిరాస్తి ధరలు 24 శాతం పెరిగాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో రూ.45 లక్షల బడ్జెట్‌లో ఇళ్లు నిర్మించడం డెవలపర్లకు సాధ్యం కావడం లేదని వివరించింది. సరసమైన ఇళ్ల నిర్వచనానికి ధరలను కాకుండా విస్తీర్ణాన్ని పరిగణనలోకి తీసుకోవాలని క్రెడాయ్ సూచించింది. మెట్రో ప్రాంతాల్లో 90 చదరపు మీటర్లు.. మెట్రోయేతర ప్రాంతాల్లో 120 చదరపు మీటర్లలో నిర్మించే వాటిని ఈ కేటగిరీలోకి తీసుకురావాలని సిఫార్సు చేసింది.ప్రస్తుతం గృహ రుణాలపై చెల్లించే వడ్డీలో రూ.2 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తోంది. దీన్ని రూ.5 లక్షల వరకు పెంచాలని క్రెడాయ్ కోరింది. దేశ జీడీపీకి గణనీయ వాటా సమకూరుస్తూ స్థిరాస్తి రంగం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపింది. మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి కల్పనకూ తోడ్పాటునందిస్తోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో స్థిరాస్తి రంగానికి ప్రభుత్వం దన్నుగా నిలవాల్సిన అవసరం ఉందని వివరించింది.

## ఆరోగ్యం- మహాభాగ్యం

# ఏ టైంలో జామ పండ్లు తింటే సులువుగా బరువు తగ్గొచ్చో తెలుసా?

జామ పండులో విటమిన్ సి,ఫైబర్ పుష్కలంగా ఉండటమే కాకుండా, ఇది యాంటీఆక్సిడెంట్లకు 'పవర్‌హౌస్' కూడా. జామను తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. జామకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ, లైకోపీన్, పొటాషియం, ఫైబర్ వంటి. చౌకగా, అత్యంత సులభంగా లభించే పోషకమైన పండ్లలో జామ మొదటి వరుసలో ఉంటుంది. ఈ పండులో విటమిన్ సి,ఫైబర్ పుష్కలంగా ఉండటమే కాకుండా, ఇది యాంటీఆక్సిడెంట్లకు 'పవర్‌హౌస్' కూడా. జామను తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. జామకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ, లైకోపీన్, పొటాషియం, ఫైబర్ వంటి అనేక ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఈ మూలకాలు వివిధ ముఖ్యమైన శరీర విధులు సజావుగా సాగడానికి సహాయపడతాయి. కానీ ఈ పండు పూర్తి ప్రయోజనాలు పొందాలంటే ఏ టైంలో తింటున్నారనేది కూడా చాలా ముఖ్యం. ఉదయం భారీ అల్పాహారం తర్వాత లేదా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య జామపండు తినడం చాలా మంచిది. ఈ సమయంలో జామపండు తినడం వల్ల శరీరంలో శక్తి ఉత్పత్తి అవుతుంది. జామపండులోని ఫైబర్, సహజ చక్కెరలు రోజంతా మీకు శక్తినిస్తాయి. దీనితో పాటు జీర్ణ ప్రక్రియ మెరుగుపడుతుంది. ఇది కడుపుని శుభ్రంగా ఉంచడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియను పెంచడంలో కూడా పాత్ర పోషిస్తుంది. భోజనానికి ముందు లేదా తర్వాతజామపండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచడానికి సహాయపడుతుంది. భోజనానికి ముందు జామపండు తినడం వల్ల అతిగా తినడం నివారించవచ్చు. బరువు నియంత్రణలో కూడా చాలా సహాయపడుతుంది.మధుమేహ వ్యాధిగ్రస్తులకు మధ్యాహ్నం చిరుతిండిగామధుమేహ వ్యాధిగ్రస్తులు మధ్యాహ్నం ఓ జామపండు తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. ఇందులో ఫైబర్ కంటెంట్ ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.తొక్కతో కలిపి నమిలి తినాలి జామ తొక్క, గింజలలో అత్యధిక యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ ఉంటాయి. కాబట్టి దానిని బాగా కడిగి తొక్కతో కలిపి నమలి తినాలి. ఇది మంచి దంతాలు, చిగుళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా సహాయపడుతుంది.రోజుకి ఒక జామ పండు చాలురోజూ ఒక మీడియం సైజు జామపండు తింటే సరిపోతుంది. ఎక్కువ జామపండు తినడం వల్ల ఒకేసారి చాలా ఫైబర్ శరీరంలోకి చేరి, కడుపులో అసౌకర్యం లేదా గ్యాస్ ఏర్పడవచ్చు.చక్కెర జోడించడం వద్దుజామ సహజంగానే తియ్యగా ఉంటుంది. దీన్ని జ్యూస్ చేసేటప్పుడు లేదా మరేదైనా విధంగా తినేటప్పుడు పొరపాటున కూడా దీనికి చక్కెరను జోడించవద్దు. ఇది పండు సహజ లక్షణాలను తగ్గిస్తుంది. కేలరీల కంటెంట్‌ను పెంచుతుంది.





# ఈ నూనెను గుర్తుపట్టారా? మీ జుట్టుకు జీవం పోసి పట్టుకుచ్చులా మార్చే సంజీవని..

జుట్టు సమస్యలను పరిష్కరించడానికి కొన్ని ఇంటి నివారణ చిట్కాలను అనుసరించవచ్చు. వివిధ అధ్యయనాల ప్రకారం జుట్టు సంరక్షణలో రోజ్మేరీ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుందని నిరూపించాయి. రోజ్మేరీ నూనె ఎసెన్షియల్ నూనె కాబట్టి, దానిని నేరుగా జుట్టుకు రాయకూడదు. దీనిని ఎల్లప్పుడూ.. నేటి జీవన శైలి కారణంగా చాలా మందికి విపరీతంగా జుట్టు ఊడిపోతుంది. ఇందుకోసం రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. మరికొందరు ఖరీదైన ట్రీట్‌మెంట్లు కూడా తీసుకుంటూ ఉంటారు. కానీ జుట్టు సమస్యలను పరిష్కరించడానికి కొన్ని ఇంటి నివారణ చిట్కాలను అనుసరించవచ్చు. వివిధ అధ్యయనాల ప్రకారం జుట్టు సంరక్షణలో రోజ్మేరీ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుందని నిరూపించాయి. రోజ్మేరీ నూనె ఎసెన్షియల్ నూనె కాబట్టి, దానిని నేరుగా జుట్టుకు రాయకూడదు. దీనిని ఎల్లప్పుడూ 'క్యారియర్ ఆయిల్' లేదా సాధారణ నూనెతో కలిపి వాడాలి. ఇందుకోసం ముందుగా ఈ మిశ్రమాన్ని తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని తయారు చేయడానికి మీకు కావల్సిన పదార్థాలు ఏవంటే.. కొబ్బరి నూనె లేదా జోజోబా నూనె లేదా ఆలివ్ నూనె వంటి ఏదైనా ఓ రకం నూనె ఒక టీస్పూన్ తీసుకోవాలి. దానితో 2 నుంచి 5 చుక్కల రోజ్మేరీ నూనెను వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని నేరుగా తలపై సున్నితంగా మసాజ్ చేయాలి. రక్త ప్రసరణ పెంచడానికి చేతివేళ్లతో వృత్తాకార కదలికలలో 5-10 నిమిషాలు మసాజ్ చేయాలి. ఈ నూనెను జుట్టుకు పట్టించి కనీసం 30 నిమిషాల నుంచి 1 గంట వరకు ఉంచుకోవాలి. ఉత్తమ ఫలితాల కోసం చాలా మంది దీనిని రాత్రిపూట అప్లై చేసి మరుసటి రోజు షాంపూతో తలస్నానం చేస్తుంటారు. మీకు కావాలంటే షాంపూతో పాటు రోజ్మేరీ నూనెను కూడా తలకు అప్లై చేసుకోవచ్చు. ఇందు కోసం రోజువారీ షాంపూ లేదా కండిషనర్ బాటిల్‌లో రోజ్మేరీ నూనెను కలపకూడదు. బదులుగా షాంపూ చేసేటప్పుడు అరచేతిలో అవసరమైన మొత్తంలో షాంపూ తీసుకొని అందులో 2 నుంచి 3 చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ కలిపి తలకు అప్లై చేసుకోవాలి. షాంపూ చేసేటప్పుడు సున్నితంగా మసాజ్ చేసి, ఆపై నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. ఈ నూనె జుట్టు జిడ్డుగా అనిపించకుండా చేస్తుంది. జుట్టు రాలడం సమస్య తీవ్రంగా ఉంటే మీరు ప్రతిరోజూ షాంపూతో కలిపిన 2 చుక్కలను ఉపయోగించవచ్చు. సాధారణ జుట్టు సంరక్షణ కోసం అయితే క్యారియర్ ఆయిల్‌తో కలిపి వారానికి రెండు లేదా మూడు సార్లు తలకు మసాజ్ చేసుకోవచ్చు. అయితే రోజ్మేరీ నూనె ప్రయోజనాలు రాత్రికి రాత్రే కనిపించవు. ఏదైనా సహజ జుట్టు పెరుగుదల పదార్థం లాగానే, ఇది పనిచేయడానికి 4 నుంచి 6 నెలలు పట్టవచ్చు. అందువల్ల దీనిని క్రమం తప్పకుండా ఉపయోగించడం చాలా ముఖ్యం. రోజ్మేరీ నూనెను ఉపయోగించిన తర్వాత తలపై అధిక చికాకు లేదా అలెర్జీ ఉంటే దానిని ఉపయోగించడం మానేయాలి. ఈ నూనె కళ్ళలోకి లేదా నోటి లోపలికి వెళ్లకుండా చూసుకోవాలి. ప్రెగ్నెంట్ మహిళలు లేదా ఇతర తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని ఉపయోగించే ముందు నిపుణుడిని సంప్రదించడం మంచిది.

## కుమ్మరి సంఘం డివిజన్ కమిటీ ఎన్నిక

- మొల్లమాంబ విగ్రహం ఏర్పాటుకు కమిటీ తీర్మానం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 26/ అక్షరం న్యూస్ :
పట్టణంలోని కుమ్మర సంఘం డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా నాలుగు అంశాలపై చర్చించడం జరిగింది. రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు కవయత్రి కుమ్మరి మొల్లమాంబ విగ్రహాన్ని దక్షిణ అయోధ్య అయినటువంటి భద్రాచలంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా కార్తీకమాసం సందర్భంగా వనభోజనాలు, 2026 క్యాలెండర్ ప్రింటింగ్, సంఘానికి రిజిస్ట్రేషన్ చేపించాలని నిర్ణయించారు.

### కుమ్మరి సంఘం డివిజన్ కమిటీ ఎన్నిక

ఈ సమావేశంలో కుమ్మరి సంఘం డివిజన్ అధ్యక్షులుగా విజ్జిగిరి రాజా కిరణ్, ప్రధాన కార్యదర్శిగా ఇందారపు లక్ష్మణ కుమార్, కోశాధికారిగా విజ్జిగిరి రవి తేజ, గౌరవ సలహాదారులుగా గంగాధర వీరయ్య, గౌరవ అధ్యక్షులుగా నిమ్మనగొట్టి రవికుమార్, ఉపాధ్యక్షులుగా గంగాధర సతీష్, రెల్లి తాతారావు, సహాయ కార్యదర్శులుగా కూనరపు పాపారావు, దారిపల్లి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా కొలిచలం నవీన్, వెలిశాల రాము, కొలిచలం నవీన్, ఆషాఢపు నవీన్, కూనవరపు రామ్ కిషోర్, విజ్జిగిరి రాంబాబు, బొడ్డిపల్లి రాధాకృష్ణ, శ్రీరాముల రాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు...

## ప్రజా సమస్యల పై బి ఆర్ ఎస్ దశల వారి ఆందోళన

- జెండా ఆవిష్కరణ చేసి పోరాటలకు పిలుపునిచ్చిన రావులపల్లి.
- స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగిన గులాబీ సైన్యం సిద్ధంగా ఉండాలి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /అక్టోబర్ 26 /అక్షరం న్యూస్ :
ప్రజా సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనకు సిద్ధం కావాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి మాయమాటలు చెప్పి అబద్ధాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు..ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్టీ పతాకాన్ని రావులపల్లి ఆవిష్కరించారు...సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం రూపకల్పన చేయాలని. భద్రాచలం పట్టణంలో అసంపూర్తిగా ఉన్న సమస్యల పరిష్కారం కొరకు దశల వారి ఆందోళనకు శ్రీకారం చుట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమల కొరకు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు ప్రజల పక్షాన పోరాటం చేసి అడుగున కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, అయినాల రామకృష్ణ, రావూరి రవి కిరణ్, కొలిపాక శివ, పసుపులేటి రమేష్, బాడిస నాగరాజు, బాసిపోయిన మోహన్ రావు,కల్లూరి శ్రీరాములు, అంబటి కర్ర కృష్ణ, మురాల డానియల్ ప్రదీప్, జక్కం గోపి, గొల్ల మన్మధరావు, ముత్యాల దినేష్ బాబు, మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, రవి కుమారి, తెల్లం కామేశ్వరి, ప్రియాంక తదితరులు ఉన్నారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో షుగర్ వ్యాధి నిర్ధారణ శిబిరం




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 26 /అక్షరం న్యూస్ :
పట్టణంలోని కేసిర్ కాలనీ లో డబుల్ బెడ్ రూమ్ సముదాయం అందు ఉన్న ప్రజలకు లయన్స్ క్లబ్ తరుపున షుగర్ పరీక్షలు చేయటం జరిగినది షుగర్ వ్యాధి ఉన్నవారు లేనివారు ఈ పరీక్షలు చేపించుకొని వారికి ఎంత శాతం షుగర్ ఉందో తెలియచెసి లయన్స్ క్లబ్ తరఫున సూచనలు సలహాలు చేయడం జరిగినది షుగర్ ఇప్పటివరకు లేదు అనుకుని ఉన్న ఐదుగురు వ్యక్తులకి ఈ కేంద్రంలో షుగర్ నిర్ధారణ చేసి తదుపరి పరీక్షలు జాగ్రత్తలు చెప్పటం జరిగినది ఈ కేంద్రంలో ఈరోజు 70 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం కార్యదర్శి సిద్ధారెడ్డి లయన్స్ సభ్యులు సోమరౌతు శ్రీనివాస్, హరిచ్చంద్ర నాయక్, పరిమి సోమశేఖర్, జిందా, నరసింహ చారి పాల్గొన్నారు ప్రగతి డయాగ్నస్టిక్స్ సిబ్బంది మరియు స్థానికంగా ఆవుల సుబ్బారావు గారు సహకారం అందించారు

## ఏ.ఎం.సీ కాలనీ శివారులో ఉన్న
# డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

- డ్రైనేజీ నీటితో ముంపుకు గురైన ద్వారకా నగర్ లోని ఇండ్లు.
- పేదల నివాస ప్రాంతాల పట్ల గ్రామపంచాయతీ అధికారులు వివక్షత వీడాలి...
- డ్రైనేజీ వ్యవస్థ పై సమగ్ర ప్రణాళిక రూపొందించాలి..
- 13వ వార్డులో సిపిఎం పాదయాత్ర..




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 26/ అక్షరం న్యూస్ :
పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ పై గ్రామపంచాయతీకి సమగ్రమైన ప్రాణాళిక లేదని, సమగ్ర ప్రణాళిక రూపొందించాలని,పేదలు నివసించే కాలనీల పట్ల గ్రామపంచాయతీ అధికారులు నిధులు కేటాయించకుండా వివక్షత చూపుతున్నారని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి విమర్శించారు. సిపిఎం పార్టీ మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా సమస్యలపై అధ్యయనం చేస్తూ నిర్వహిస్తున్న పాదయాత్ర సందర్భంగా అనేక సమస్యలను ప్రజలు పాదయాత్ర బృందం దృష్టికి తీసుకువచ్చారని అన్నారు.13 వ వార్డులోని ద్వారకా నగర్ లోని ఎమ్మెల్యే ఇంటి వెనుక వీధిలో చిన్న వర్షానికే డ్రైనేజీ పొంగి ఇండ్లు ముంపుకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పాదయాత్ర బృందానికి బాధితులు తెలిపారని,కుర్రాజులగుట్ట పాల కేంద్రంలో ఉన్న పురాతన వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూడుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని చుట్టూ నివాసం ఉంటున్న ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారని అన్నారు. ఏఎంసీ కాలనీ శివారులో ప్రమాదకరంగా ఉన్న డ్రైను నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదల నివాసం ఉంటున్న ప్రాంతాలకు గ్రామపంచాయతీ నుండి నిధులు కేటాయించడంలో వివక్షత చూపుతున్నారని ఇది సరైనది కాదని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ పట్ల సమగ్రమైన ప్రణాళిక అధికారులకు లేదని తక్షణమే సమగ్రమైన ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. 13వ వార్డు పరిధిలో కొనసాగిన పాదయాత్రలో జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్ ఉస్తేలా జ్యోతి, కోరాడ శ్రీనివాస్, జీవనజ్యోతి, అజయ్ కుమార్, కనకశ్రీ, శాఖ కార్యదర్శులు కాపుల దుర్గారావు, కాకా రమణ, జి. నాగలక్ష్మి, సీత, గోవర్ధన ఝాన్సీ, గిరిజన సంఘం నాయకులు కుంజా విజయ సోయం జోగారావు, సున్నం ప్రవీణ్, ఐద్వా నాయకులు వై పూర్ణిమ, గౌతమి, సిహెచ్ వెంకటరమణ, రమాదేవి,అల్లాడ సత్యవతి,సీత, డివైఎఫ్ఐ నాయకులు డి. సతీష్ కుమార్,ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.




## ఎన్టిపిసి రామగుండంలో మూడు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేత... పవర్ డిమాండ్ లేక మిగతా యూనిట్లలో సగం లోడ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ః
రామగుండం ఎన్టిపిసి లో గత నెల నుంచి విద్యుత్తు డిమాండ్ లేకపోవడంతో వివిధ యూనిట్ లో విద్యుత్పత్తి పూర్తిగా నిలిపివేయడం లేదా సగం లోడ్ తో నడిపిస్తున్నారు ఈనెల మొదటి వారం నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోంది. 500 మెగావాట్ల యూనిట్లతోపాటు 200 మెగావాట్ల యూనిట్లు కూడా నిలిపి వేస్తున్నారు. ప్రస్తుతం 500 మెగా వాట్ల నాలుగో యూనిట్, 200 మెగావాట్ల ఒకటి రెండు యూనిట్లలో ఉత్పత్తి నిలిపివేశారు. మిగతా 500 మెగావాట్ల 5, 6, 7 యూనిట్లలో సగం లోడ్ తో నడిపిస్తున్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్తు డిమాండ్ లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొన్నదని తెలుస్తున్నది. అయితే సాంకేతిక అవాంతరాలతో కూడా ప్రస్తుత యూనిట్లు షట్ డౌన్ చేశారని తెలుస్తోంది . విద్యుత్ డిమాండ్ లేకపోవడంతో పనుల్లో పనిగా వీటి మరమ్మతు పనులు కూడా చేస్తున్నారు. అయితే రామ గుండంలోని 10 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ లో విద్యుత్తు నిలిపివేసినట్లు సమాచారం.100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ లో మాత్రం యధావిధిగా విధిగా ఉత్పత్తి చేస్తున్నారు.

## పల్లె పల్లెకు ప్రణవ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు.



కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 26/అక్షరం న్యూస్:
ఇల్లందకుంట మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం రోజున పల్లె పల్లెకు ప్రాణవ్ కార్యక్రమాన్ని ఉదయం 7:30 ని లకు రాచపల్లి గ్రామంలో ప్రారంభించి మండలంలోని అన్ని గ్రామాలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ పర్యటించనున్నట్లు రామారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా నాయకురాలు, మైనార్టీ నాయకులు, అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మోడ్రన్ కబడ్డీకి విశేష స్పందన

- మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు




కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 26/అక్షరం న్యూస్:
మోడ్రన్ కబడ్డీ రాష్ట్రస్థాయి సమావేశం ఆదివారం రోజున జగిత్యాల పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోడ్రన్ కబడ్డీ రాష్ట్ర అధ్యక్షుడు (ఫౌండర్) డా,,కుంభం రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశానికి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు తోపాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ మాడ్రన్ కబడ్డీకి విశేష స్పందన లభించిందని అన్నారు. పురాతన కాలం నాటి నుండి కబడ్డీ ఆట గ్రామీణ ప్రాంతాలల్లో ఎంతో ప్రాముఖ్యత వుండేదని అన్నారు. ప్రాశ్చత్య సంస్కృతిలో పడి మన సంస్కృతి, సాంప్రదయ ఆటలను మర్చిపోతున్న తరుణంలో మోడ్రన్ కబడ్డీ లాంటి ఆటల ద్వారా మళ్ళీ పూర్వ వైభవం వస్తుందని సంపత్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ తరానికి అనుకూలమైన విధంగా మోడ్రన్ కబడ్డీని రూపొందించారని కితాబిచ్చారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేకమంది క్రీడాకారులను తయారు చేయడం కోసం ప్రయత్నిస్తామని సంపత్ రావు తెలిపారు. అనంతరం ప్రధాన కార్యదర్శి మాఉనూరి అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మోడ్రన్ కబడ్డీ కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 26/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం 189 పోలింగ్ బూత్ అధ్యక్షులు పొనగంటి రవికుమార్ (పి జె ఆర్) ఆధ్వర్యంలో మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమానికి బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ హాజరై మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన భారతదేశం ఉందని నరేంద్ర మోడీ చెప్పారని బిజెపి నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉడుగుల మహేందర్, బచ్చు శివకుమార్, కొండ్ల నగేష్, యాం సాని సమ్మయ్య, సిరియాల విజయ్ ,మూడం రాజు బొజ్జ శరత్ ఆకుల పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- విద్యాశాఖ సీఎం వద్ద ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ఏది.
- ప్రజా పాలనలో విద్యార్థులకు చదువులకు నిధులు లేవా.?
- అందాల పోటీలకు నిధులు వస్తున్నాయి కానీ విద్యార్థులకు రావట్లేదా.?
- నవంబర్ 1 లోపు విడుదల చేయాలి లేదంటే సీఎం ఇంటి ముట్టడి చేస్తాం.
- బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్.



కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 26/అక్షరం న్యూస్:

విద్యాశాఖ సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి వద్ద ఉన్న విద్యార్థుల ఫీజులు ఎందుకు విడుదల చేయడం లేదని బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్ ప్రశ్నించారు. అన్ని శాఖలు లాగానే కమిషన్లు ఇస్తేనే విద్యాశాఖ నుండి పెండింగ్ లో ఉన్న రియంబర్స్మెంట్ ని విడుదల చేస్తాం అన్నట్టు ప్రభుత్వం విద్యార్థుల చదువుతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు రాష్ట్రంలో ఉన్నత విద్య రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది అని ఆరోపించారు.ప్రజా పాలనలో అందాల పోటీలకు నిధులు ఉన్నాయి కానీ పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు లకు నిధులు రావడం లేదా అని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకెట్ విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల కళాశాల యాజమాన్యాలు కాలేజీలకు తరచూ బందు పెడుతున్నారని పేర్కొన్నారు దీంతో పేద విద్యార్థులకు చదువులకు నష్టం వాటిల్లుతుందని క్రమంగా చదువులకు దూరం అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను తప్పారని అన్నారు. నవంబర్ 1 తేదీ వరకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాలను విడుదల చేయకపోతే బీసీ ఆజాద్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని మంత్రులను తిరగనివ్వమని విద్యార్థులతో ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్టడం చేస్తుందని అందుకే బగాలి విడుదల చేయడం లేదని రేవంత్ ఆరోపించారు మూడు సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు ఎనిమిది వేల కోట్ల పెండింగ్ లో ఉన్నాయని ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాక విద్యార్థులు బడ్జెట్ కళాశాల యాజమాన్యాలు సిబ్బంది లకు జీతాలు ఇవ్వలేక ఇబ్బంది పడుతున్నారని కళాశాలను మూసి వేసుకునే పరిస్థితిని ప్రభుత్వం తీసుకు వచ్చిందని అన్నారు.

## జన వికాస సేవలు అభినందనీయం

- మానవ హక్కుల కమిషన్ అధ్యక్షురాలు లత



కరీంనగర్/హుజురాబాద్/ అక్టోబర్ 26/అక్షరం న్యూస్ : జన వికాస సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని హుజురాబాద్ పట్టణం మానవ హక్కుల కమిషన్ అధ్యక్షురాలు లత అలాగే దాతలు ప్రభావతి రెడ్డి, లక్ష్మీ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని క్లబ్లో నిర్వహించిన అనాథ వృద్ధుల ఆదరణ దినోత్సవానికి హుజురాబాద్ సెంటర్ మేనేజర్ ఖాజాబీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి జన వికాస సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ కోఆర్డినేటర్ అమూల్య మాట్లాడుతూ సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం 32 మంది అనాథ వృద్ధులకు అలాగే నిత్యావసర వస్తువులతో పాటు వారికి కావలసిన సామాగ్రిని దాతల సహకారంతో అందిస్తున్నామని తెలిపారు. జన వికాస సంస్థ కార్యక్రమాలను కూడా వివరించారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లిదండ్రులను కూడా పట్టించుకోని ఈ రోజుల్లో అనాథ వృద్ధులను చేరదీసి ఈ విధంగా సహాయం చేయడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. వారి వంతు సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తూ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటామని వేదిక తరపున మాట ఇచ్చారు. దివ్యాంగులకు సహాయం చేయడం మనసును కదిలించిందని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అతిథులు హుజురాబాద్ సెంటర్ మేనేజర్ ఖాజాబీ, కోఆర్డినేటర్లు రజిత, కళ్యాణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం





- బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్.

కరీంనగర్/హుజురాబాద/ అక్టోబర్ 26/అక్షరం న్యూస్:

హుజురాబాద్ కెసి క్యాంపులో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి బీసీ నాయకులు మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించి న్యాయస్థానంలో బీసీలకు అనుకూలమైన తీర్పువచ్చేలా ప్రయత్నం చేయాలని ప్రభుత్వంతో పాటు విపక్షాలు కూడా బీసీల పట్ల నిజమైన మద్దతూ తెలియ జేయాలని న్యాయస్థానం లో చట్టబద్ధమైన తీర్పురావాలని కోరుకుంటూ, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం రావాలని బీసీలకు రాజ్యాధికారంలో మేమెంతో మాకంత అనే నిష్పత్తి ప్రకారం రాజ్యాంగ సవరణ చేయాలని 9వ షెడ్యూల్ లో చేర్చి కేబినెట్ లో బిల్లు పెట్టాలని అన్ని రాజకీయ పార్టీలు ఆ బిల్లుకు మద్దతూ ఇవ్వాలని కోరుకుంటూ మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తూ వినూత్నమైన కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల మద్దతు కోరుతున్న బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ , బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదన్ రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ జినుకల లక్ష్మణ్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్, జూపాక శివమణి, అఖిల్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్సీలకు ఎస్టీలతో సమాన హక్కులు కల్పించాలి

- సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్



జ్యోతి నగర్ ఎన్టిపిసి, అక్టోబర్ 26: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు ఎస్టీలతో సమానంగా రాజ్యాంగ హక్కులు కల్పించాలని ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్, సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ లోని గాజుల రామారంలో ఏజెన్సీ షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోద రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఏజెన్సీ షెడ్యూల్డ్ కులాల రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా జాతీయ కమిటీ చైర్మన్ జే బి రాజు, వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ లతో కల్సి హాజరై మాట్లాడారు.ఏజెన్సీ ప్రాంతంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుండి నివసిస్తున్న షెడ్యూల్డ్ కులాల ప్రజలకు పుట్టిన భూమిపై హక్కులు లేక , రాజకీయ రిజర్వేషన్ లేక, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సాగుభూములకు హక్కు పత్రాలు లేకపోవడం తో రైతు బంధు, రైతు బీమా, సబ్సిడీ విత్తనాలు, బ్యాంక్ రుణాలు పొందలేక పోతున్నారన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలో సుమారు 12 లక్షల మంది స్వతంత్ర దేశంలో పరాయి దేశస్తులు గా, వలస వాదులుగా బతకాల్సి వస్తుంది అన్నారు, భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలో పుట్టిన ప్రతి పౌరునికి కూడు గుడ్డ విద్య వైద్యం ఉపాధి మొదలైన సదుపాయాలు కల్పించినప్పటికీ ఈ దేశ ,రాష్ట్ర పాలకులు ఏజెన్సీ షెడ్యూల్డ్ కులాల ప్రజలకు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.నీళ్లు నిధులు, నియామకాలు, పాలన సౌలభ్యం కోసం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాలకు రాజ్యాంగపరమైన హక్కులు విద్యా, ఉద్యోగ, ఉపాధి రాజకీయపరమైన రిజర్వేషన్లు , నివాసం ఉంటున్న ఇంటిపై, సాగు భూములకు హక్కులు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు... కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతం పేరుతో ఎస్సీ కులాలకు జరుగుతున్న అన్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అంచెలంచెలుగా ఉద్యమం నిర్మాణంజరుగుతుందని తెలియజేశారు.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల కంటే అత్యధికంగా అభివృద్ధిలో వెనుకబడ్డది ఎస్సీ కులాలేననిఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి ఎస్సీ కులాలంతా ఐక్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు .అతి త్వరలోనే రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకపోవడానికి సమయత్తం అవుతున్నట్లు తెలియజేశారు.ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ జహంగీర్ హుస్సేన్ , మరో రాష్ట్ర కన్వీనర్ అవిలయ్య, బాలరాజు,గౌడ ఐలయ్య,డాక్టర్ ఏ జేమ్స్,డాక్టర్ భూదాల అమర్నాథ్ ,సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్,సుశీల కుమారి, చిలుముల ప్రశాంత్, చిలుముల భాస్కర్,బహుజన కళాకారుడు శంకర్,ఆర్ఎం రాజు, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## కవితల పోటీల్లోనగదు, మెమోంటో అందుకున్న రవీంద్ర చారి

ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 26




(అక్షరం న్యూస్) ఓదెల గ్రామానికి చెందిన బ్రాహ్మణులపల్లి రవీంద్ర చారి కి అరుదైన గౌరవం సమరసత కళామండలి తెలంగాణ గుర్రం జాషువా, బోయి భీమన్న, దున్న ఇద్దాసుల జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ సామాజిక సమరసత ప్రాంత కళా ప్రముఖ్ బండి రాజుల శంకర్ ఆధ్వర్యంలో పద్య కవితలు, పోటీలు నిర్వహించగా ఓదెల మండల కేంద్రానికి చెందిన చిత్రకారులు, కవి గవర్నర్ అవార్డు గ్రహీత బ్రాహ్మండ్లపల్లి రవీంద్ర చారి రాసిన పద్య కవిత "ఎక్కడుంది లోపం" గాను పోటీలో తృతీయ బహుమతి గెలుచుకున్నారు . 26 ఆదివారం గజ్వేల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్లో జరిగిన ప్రదర్శనలో నగదు తో పాటు నిర్వాహకులు శాలువా కప్పి మెమెంటో అందజేశారు కార్యక్రమంలో దూర ప్రాంతం నుండి అన్ని రకాల కళాకారులు ప్రదర్శనలోపాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ రఘురాంరెడ్డి


- నిశ్చితార్థం వేడుకలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ అక్టోబర్ 26/ అక్షరం న్యూస్బీ కొత్తగూడెం నియోజకవర్గం ,లక్ష్మీదేవిపల్లి మండలం, చాతకొండలోని %వూా% పంక్షన్ హాలు నందు ప్రముఖ వ్యాపారస్తులు పల్లపోతు శ్రీనివాసు కుమార్తె సుధేష్ణలక్ష్మి వెడ్స్ నితేష్ వివాహ నిశ్చితార్థం వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ రఘురాంరెడ్డి ఆయనతో పాటు టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, సుజాతనగర్ మండల అధ్యక్షులు రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, జేవీఎస్ చౌదరి, జిల్లా యువజన అధ్యక్షులు చీకటి కార్తీక్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు కరీం పాషా, ఓబిసి టౌన్ అధ్యక్షులు జయప్రకాష్, ఓబిసి నాయకులు వెంకట యాదవ్, టౌన్ కాంగ్రెస్ నాయకులు కేకే శ్రీను, వాసు, సుందర్ రాజు, హైమావతి మరియు పురప్రముఖులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న

- పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 26 /అక్షరం న్యూస్ :-కేసముద్రం మున్సిపాలిటీ ధన్నసరి గ్రామం పరిధిలో బోడా తండాకి చెందిన బోడా స్వరూప-రవి గార్లకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాన్ని అందజేసి, ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొన్న దన్నసరి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ పార్టీలు మరియు రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే మురళి నాయక్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బనోత్ చందర్ కోసని శ్రీధర్,మాజీ వార్డ్ సభ్యులు బానోత్ అమ్మి శ్రీను,వార్డ్ ఆఫీసర్ రోమన్, బోడా రాజ్,కుమార్,ఉపేంద్ర చారి,బోడ సక్రు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు కూలడంతో ప్రమాదంగా మారిన రోడ్డు రాకపోకలకు అంతరాయం అవస్థ పడుతున్న రైతులు

ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 26(అక్షరం న్యూస్)



ఓదెల నుండి కనగర్తి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఓదెల గ్రామ శివారులో ఒర్రగడ్డ సమీపంలో కల్వర్టు హఠాత్తుగా కోరడంతో ప్రయాణికులు వాహనదారులు భయభ్రాంతులకు లోనయ్యారు నిత్యం వందలాది వాహనాలు ఈ దారిన నడుస్తున్నాయని పొరపాటున అది గమనించక వెళితే ప్రమాదం తప్పదని పలువురు చెబుతున్నారు వెంటనే అధికారులు దీనిపై చర్యలు తీసుకొని మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు వరి పొలాలు కోత కట్టిన సమయంలో ఇలా జరగడం దురదృష్టకరమని దీనివల్ల వరి ధాన్యం తెచ్చుకోవడం అదేవిధంగా వరి కోసే యంత్రం పోలేని పరిస్థితి ఏర్పడదని ప్రయాణికులకు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకొని మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609